# ప్రవృత్తి



– ఎమ్మెస్వార్. మూర్తి

ఆఫీసులో కూచుంటే టైము ఎంతకీ గడవ దనిపిస్తుంటుంది. కాని ఆదివారం వస్తే ఏం చెయ్యడానికీ టైముండదు. తీరిగ్గా కూర్చుని, కావలసిన కూరలు ముందు వేసుకుని కావలసిన వాళ్ళతో కబుర్లు చెప్పుకుంటూ అన్నం తినడానికి కూడా టైముండ దన్నట్లుగా ఆ పనులూ, ఈ పనులూ, ఇంట్లో ఆడవాళ్ళకి అన్నవైన పనులూ... "ఆడించు, నాన్నా! ఎత్తుకో, నాన్నా..." అని బాబిగాడి గొడవ.

ఆలా మార్కెట్టుకి వెళ్ళి వచ్చినా ఆదివారం డ్యూటీ అయిం దనిపించు కున్నాను. వాలు కుర్చీ వేసుకుని, వస్తానన్న స్నేహితుడికోసం కాసేపు ఎదురు చూశాను. ఎదరింటి శ్రీనివాసన్ వచ్చి ఎదురుగా కూర్చుని పేక పరిచేడు.

ఎంత టైమయిందో తెలీదు. మా ఆవిడ వచ్చి, "లే... లేవండి భోజనానికి" అంది. పైగా ఎదరింటి శ్రీనివాసన్‌ని— "అన్నయ్యా" అని పలకరిస్తూ, "మీ పేకాటలో పడ్డారు కాని ... లేపోతే కాలుగాలిన పిల్లిలా ... ఎంతసేపు వంటింట్లోకీ, బయటికీ తిరిగే వారో ..." అని అతన్నే సమర్థించింది.

నిజంగా పేకాట నించి లేచిన తరవాత గానీ ఆకలి తెలీలేదు. అన్నం తిన్నాక మరి సిగరెట్‌కోసం బయటికి వెళ్ళా లనిపించలేదు కూడాను. అంత ఆయాసం వచ్చేసింది. మే ముండేది రెండో అంతస్తు గనక కిటికీ తెరవగానే చల్లటి గాలి రివ్వున తోలుతూ జోలపాట పాడి నట్లుగా ఉంది. ఆ పాటికే నా పడక మీద బాబిగాడు — వాడి నోట్లో వేలుతో సహా — హాయిగా నిద్రపో తున్నాడు. వాణ్ణి ఇవతలికి జరిపి పక్క మీద ఒత్తిగిలాను.

ఆకాశం నిండా తెల తెల్లని మబ్బులు. అవి నల్లనివో, తెల్లనివో సరేగానీ, మబ్బంటూ చూసి మూడు నెలలయింది. పూల కుండీలలో కొత్త రోజా అంట్లు వెయ్యాలని మా ఆవిడ అస్తమానం ఆకాశం వేపు చూస్తూనే ఉంది, అయిదారు రోజులనుంచీ.

అప్పుడప్పుడే దూది పింజల్లా తేలిపోతున్న మబ్బుల్ని చూస్తూ చూస్తూనే నాకు నిద్ర పట్టేసింది.

నా కాలు బాబిగాడి మీద పడిందేమో... "క్యార్" మంటూ లేచాడు. నేను మెలకువ తెచ్చుకునే టప్పటికి ... అది రాత్రి అవుతున్నంత చీకటిగా ఉంది. ఆకాశం నిండా మబ్బులు! మబ్బులేమిటి? చీకటి కారు బలుపుగా, కసిగా ... ఓ మూల నుంచి ముసురులు ముసురులుగా ... అల్లుకుంటూ — అలా వచ్చేస్తూంది. నీలాకాశం మచ్చుకి గూడా కనపడడం లేదు.

ఆ మబ్బుల్ని చూసి బాబిగాడు ఎంత సంతోషపడుతున్నాడో వాడి ముఖం చూస్తే తెలిసింది. "ఎత్తుకో" అన్నాడు. ఎత్తుకొని కిటికీలో నిలబెట్టి వెనకగా నేనూ నిలబడ్డాను. అటూ ఇటూ చూస్తున్నాను. అనుకున్నంతసేపు పట్ట లేదు.

తెల్లటి ... చల్లటి పొగలు ... ఎక్కడో వాన దట్టంగా పడుతుంటే వస్తున్న ఆవిరులు. అది దగ్గిరవు తున్నట్టు... చల్లటి హోరు. ఎదురు మేడ లోని ఇంటావిడ కిటికీలు మూస్తూంది. మా ఆవిడ వంటింటి వరండాలో ఆర వేసిన చీరల్ని తీస్తూ నన్ను కేకేస్తూంది.

కాని, అక్కణ్ణించి నాకు కదలా లని పించ లేదు. అంత హాయిగా ఉంది.

మొత్తానికి ముసురు పెద్ద పట్టే పట్టింది. అలాగని అనుకునే లోపల ఒక్కొక్క చినుకే పడుతున్నట్టు ఆ చినుకులు చాలా పెద్దవైనట్టు బలంగా చప్పుళ్ళు! చుట్టూ ఉన్న ఇళ్ళల్లోని పిల్లల కేరింతలు ...

అవును మరి! వాన [illegible] మెరిసి ఎన్ని రోజులైందో! పెద్ద పెద్ద చినుకు లేమిటి! బాబిగాడు పిచ్చిపట్టినట్టు చేయి పెడితే, పడబోయే వాణ్ణి పట్టుకుని వెనక్కి జరిగాను. పెద్ద జల్లు.

జల్లు కాదు ... వడగళ్ళు!

కిటికీ మూస్తే వడగళ్ళు రావు. వడగళ్ళు ఎలా ఉంటాయో బాబిగాడికి చూపిస్తే బాగుంటుందని, [illegible] ...

కిటికీ పక్కనున్న మంచాన్ని వీలైనంత వెనక్కి జరిపి, కిటికీ తెరిచే ఉంచాను. బాబిగాణ్ణి మంచం మీద కుదేసి ఆక్కణ్ణించే చూడమన్నాను. అందినన్ని వడగళ్ళు గుప్పిట పట్టుకున్నాను. లావుపాటి కుంకుడు కాయలంతున్నాయి. నా చెవుల మీద, చేతుల మీద పడుతున్నాయి. పడిన వెంటనే అవి చల్లగా తగులకపోతే రాళ్ళు తీసుకు కొట్టినంత మంటలు పుట్టేవి.

క్రింద, ముందు పోర్షన్లోని పిల్లలంతా గబగబా బయటికి రావాలని కేరింతలు కొడుతున్నారు. వడగళ్ళను చూసి భయపడుతున్నారు. అందినవాటి కోసం తాపత్రయ పడుతున్నారు.

ఇంత వడగళ్ళ వర్షం వస్తున్నా, ముందుగా మాటమాత్రం మెరుపైనా లేదు. మరో ఉరుమైనా లేదు. నిశ్శబ్దంగా — ఎవడో ఏదో మనసులో ఆలోచించి చేసిన పనిలా ఉంది. ముందెప్పుడైనా మళ్ళీ గుర్తుకు తెచ్చుకునే చలి వణుకు పుట్టిస్తోంది. అప్పటికింకా నాలుగు గంటలు కొట్టకపోయినా — చీకటి వచ్చేసిందా అనిపిస్తోంది.

బాబిగాడివేపు తిరిగాను. చేతుల్లో వడగళ్ళు పట్టుకోలేక పరుపుమీద వేసి ఆడుకుంటున్నాడు. ఇళ్ళల్లో కరెంటు దీపాలు వెలిగాయి. అవి కూడా ఆ చలికి వణుకుతున్నట్లే అప్పుడప్పుడూ కుంచించుకు పోతున్నాయి. కొంపదీసి కరెంటు పోదుగదా!

కిటికీలోంచే చూస్తున్నాను. మూల మీగ ఇంటి లాసనాథం గారు చప్పగా తడిసి ఇంట్లోకి పోతున్నారు. దూరంగా ఓ ఆవు, ఎదురుగా ఎవరూ లేకపోయినా ... చిరాకెత్తినట్టు ... కొమ్ములు విదిలించుకుంటూ ... చిర్రుబుర్రులాడుతూ... తోక ఝళిపించుకుంటూ మరీ పరిగెడుతోంది.

గుమ్మాలంటు నూతులు గోడ ప్రక్కన ఓ వీధి కుక్క, కూచోడానికి అనువుగా కాళ్ళతో మట్టి గోకే ప్రయత్నంలో ఉంది.

మా ఆవిడ కేక వేసింది. వినకున్నట్లూ లోపలికి వెళ్ళాను. "కాంచుల్ని రెడీగా పెట్టండి — కరెంటు పోయేట్టుంది" అని అగ్గిపెట్టె కోసం వేసింది. వడతా చేసేమో బాబిగాణ్ణి ఎత్తుకోండని కేకవేసింది. కాంపిన్ను వెదుకుతూ ముందర వేసి, బాగా ఎక్కువ తొక్కుకుంటూ మంచం దిగే ప్రయత్నంలో ఉన్న బాబిగాణ్ణి ఎత్తుకున్నాను. మళ్ళీ కిటికీ దగ్గరే నిలబడ్డాను.

పొగ! ... తెల్లటి పొగ ...!



విరహోత్రి చిత్రం— ఎస్. జె. నరసింహా రెడ్డి (సికిందరాబాదు)

వానొచ్చే కొద్దీ వడగళ్ళు పెచ్చుబడాలి. కాని, వాటి సైజు ఎక్కువైంది. కుంకుడుకాయి కేంపెటి! నా పాదంమీద ఎరుపుగా పడితే, ఆ ఉలికిపాటుకి నా మోచెయ్యి కిటికీకి కొట్టుకుంది. మరో చిన్న నిమ్మకాయంత వడగల్లు నా మెడ మీద పడింది.

ఓ చేత్తో బాబిగాణ్ణి ఎత్తుకుని, కిటికీ వసారే ప్రయత్నంలో ఉన్నాను.

దూరం నుంచి అలలు అలలుగా పొగ... మాటలు సరిగా వినపడనివ్వని హోరు.

ఓ సారి ఆకాశంవేపు చూస్తూ కారు నలుపు తగ్గిందనిపించింది కానీ ... ఆకాశం మీద నల్లటి తెర చిల్లుల్లోంచి వడగళ్ళు పడుతున్నాయా అనిపించింది. అలా అదే చూస్తున్నాను.

ఆ తెల్లటి పొగల్లో ఏదో ఎగురుతున్నట్టుంటే దానివేపే చూస్తున్నాను. దగ్గరగా వస్తోంది ఎగురుతూనే. ఎగిరేది ఏమిటై ఉంటుంది. నా ముఖం! ఏదో పిట్ట. ఎగురలేక ఎగురుతోంది. వస్తోంది ... ఇటే వస్తోంది. బాబిగాడు ఏదో అరవబోతూంటే వినుకున్నాను. వస్తూ వస్తూన్న పిట్ట, మా కిటికీ పక్కగా ఉన్న టెలిఫోన్ స్తంభం మీదే వాలింది.

అలా వాలింది ఓ తెల్లటి పావురం.

"వాన్నా" అని కేకవేయబోయిన బాబిగాడి నోరు మూశాను, అది మళ్ళీ ఎగిరిపోతుందేమోనని. వాడు అమాయకంగా దానివేపే వేలు చూపిస్తున్నాడు.

రహస్యంగా అన్నాను "పావురం" అని వాడితో.

"పాపం ... తడిసిపోతూంది" అన్నాడు. వాడి కళ్ళు టపటప కొట్టుకున్నాయి. వాడి గొంతు ... పావురం రెక్కలు ... దిక్కులు చూస్తోంది. ... తడిసిన రెక్కల్ని విదుల్చుకోలేక ... మవుతూంది. కిటికీకి ... వెళ్ళాను, చప్పుడు చెయ్యొద్దని బాబిగాడికి సంజ్ఞ చేస్తూ.

ఆ తెల్లటి పావురం, నా రెండు చేతులతోను పట్టుకున్నా ... అంత పెద్దది. ఆ మసక వెలుతుర్లో కూడా దాని మెడ మెరుస్తోంది. నన్ను ... చూసింది. వెంటనే బాబిగాణ్ణి చూసినట్టుంది. దాని కళ్ళు ... మిలమిల్లాడుతున్నాయి.

అది నాకు ... ... పించిందిగానీ, ... ... దాన్నే పరీక్షగా చూస్తున్న బాబిగాడికి ... కళ్ళలో ... ... మయింది.

బాబిగాడు రహస్యంగా అన్నాడు— "మనింట్లో కొస్తే బావుండు ..."

"అక్కర లేదు, ఇలా అలుపు తీర్చుకోవడానికి" అన్నట్టుగా వెంటనే పావురం రెక్కలు విప్పింది. నా చంకలో ఉన్న బాబిగాడు చేతులు చాచాడు తెలియని ఆత్రంతో, బాధతో ...

పావురం ఎగురుతూ వెళ్ళిపోతూంది.

వాన, పావురం... బాబిగాణ్ణి దింపాను.

వడగళ్ళు అసలు తగ్గలేదు.

ఎగురుతున్న పావురాన్నే చూస్తున్నాను నేను.

ఆ ... వడగళ్ళ ... ఉంటుంది. ... ! ... మీద ఊగే రెక్కల మీద, ... మంచుముక్కలు... రెక్క ... పోతుంది. దెబ్బతిన్న రెక్కతో ఎగరలేక ... పడబోయి ... పడబోయి ... మళ్ళీ సర్దుకుంటూంది. కాని, ఇవతలి రెక్క లేవటం లేదు, నేను దానివేపే చూస్తున్నాను. ఎంత ఏకాగ్రతతో చూస్తున్నానంటే... పడబోతున్న దాన్ని పట్టుకుందామని కిటికీలోంచే చేతులు చాచి ఆత్రంగా, ఆరాటపడుతున్నా.

పడింది.

పావురాయి పడిన శబ్దం నాకు బాగా వినిపించింది. అంతే! పరుగెత్తుతున్న నా మోకాలికి మంచంకోడు కొట్టుకుంది. అయినా, గబగబా మెట్లు దిగాను. పడి

కళ్ళు ... చురుక్కు మంటున్నాయి. తల ఎత్తనివ్వడం లేదు. నేను తువ్వాలు కూడా వేసుకోలేదు. పావురాయి పడిన చోటుని చూస్తూ నడుస్తున్నాను. పావు రాయి రెక్కలు నేలమీద అలా ఉన్నాయి. ప్రయత్నం చేస్తున్నట్టు కొద్దిగా కదులుతున్నాయి.

ఏదో శబ్దమైతే తల పంచుకుని వర్షంలో వస్తున్నట్టు నేను తల ఎత్తి చూశాను.

దూరంగా కుక్క! ఆ కుక్క ఇటే పరుగెత్తుతూంది. ఎటు చూస్తూ, పక్షి ప్రాణం, ... ఏమో. అవునా ...?

అంతే! నేనూ పరుగు అందుకున్నాను. నా లుంగీ ఊడిపోతూంది. అది సర్దుకొనేసరికి కొంచెం ఆలస్య మయింది.

నేను చూస్తూనే పరుగెత్తు తున్నాను. అటునుంచి కుక్క కూడా దగ్గరవుతూంది.

ఇంతలోనే ...

పావురాయి నా వైపు చూసింది. అటునుంచి వస్తున్న కుక్కని చూశాను. చావుకి దానికి ... ఆ చూపుల ఉన్నాయి.

పావురాయిని అందుకోవడానికి దాదాపు నేను కాలుజారి పడబోయాను.



బరువు బ్రతుకులు
చిత్రం— సి. ఎస్. చంద్రశేఖర్
(సికిందరాబాదు)

అబ్బా! కుక్క అప్పటికే దాని నోట కరుచుకుంది.

పావురాయి సన్నగా కీచుమంటుంది.

కరుచుకున్న తరువాత అది నాకుముళ్ళే మూట్లు నేల పెరగడం. దాని కష్టం— అయ్యో ... అయ్యో ... ఏమిటో వేదు తూంది.

ఆ పాక దాటిపోతే అది నేను దాచుకుని ఉండేవాణ్ణి, మెల్లిగా అగ్గి పెడదామా! కానీ, కాదంటే పావురాయి ఏమిటి? అంత లావు కుక్క! ఛీ డాగ్! కుక్క నోట్లో నుంచి ఓడిపోయాను, అలా అరక్షణం నిలుచున్నాను. లాభం లేదు. అది దొరకదు. దానికి పావురాయి దొరికింది.

వెనక్కి తిరిగాను.

అవమానం తట్టింది నాకు. ఆ చుట్టూ ఉన్న ఇళ్ళల్లోని వాళ్ళు నన్ను ఎంతమంది చూశారో! కుక్కని చూశారో ... వాళ్ళు ఏమనుకున్నారో... నేను ఓడిపోయానని...

ఛీ ఛీ ... వాళ్ళనుకునే మాటలు తలుచుకుంటుంటే ... మరీ సిగ్గేసింది. ఏదో ఓ వీధి కుక్క మీద గెలవ లేక పోయానన్న అవమానం నన్నంతా తడిపే సింది.

# వైద్య విజ్ఞానం

## కోమా

### డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

సుందరం, సుదర్శనం, సువార్తయ్య, స్పృజన స్పృహ తప్పి పడిపోయారు. వీరు స్పృహ తెలీకుండా పడిపోవడానికి కారణాలు వేరు. లక్షణాలు వేరు.

లత తలకు గాయం తగిలినప్పుడు తల దిమ్మెర పోయి, హఠాత్తుగా క్షణ కాలం ఒళ్ళు తెలీకుండా పడిపోయింది. ఎపిలెప్సీ కల ఏకాంబరం అడపా దడపా అకస్మాత్తుగా తెలివి తప్పి పడిపోతూ ఉంటాడు.

ఇలా కొద్ది క్షణాలు మాత్రం కాక చాలా సేపు స్పృహ తప్పి మగతగా ఉండే వ్యాధులు కొన్ని ఉన్నాయి. చాలా సేపు స్పృహ లేకుండా ఉండే వ్యాధి స్థితిని కోమా అంటారు. కోమా అనేది వ్యాధి కాదు. అది వ్యాధి లక్షణం.

రామారావుకు కోమా వచ్చిందన్నారు. కళ్ళు తెరిచే ఉన్నా కనపడదు. వేలితో కంటి నల్లగుడ్డును తాకినా, కన్ను మూత పడదు. లైటు వేసినా, కంటి పాప ముడుచుకోదు. నోట్లో నీరు పోసినా, గుటక పడదు. అలా అకస్మాత్తుగా ఎందుకయిందో నిర్ణయించటం డాక్టర్లకు కూడా కష్ట సాధ్యమే. అందుకే వారు వివరంగా పరీక్షిస్తారు. బ్లడ్‌ప్రెషర్ చూస్తారు. రబ్బర్ కెథిటర్‌తో మూత్రం తీసి మూత్ర పరీక్ష చేస్తారు. కంటి లోపలి భాగాన్ని అఫ్తాల్మోస్కోపు అనే పరికరంతో ఫండస్ పరీక్ష చేస్తారు. వెన్నులో నుంచి నీరు తీసి పరిశీలిస్తారు. ఇవన్నీ చేశాక, వారికి రామారావు కోమాకు కారణం ఏమిటో బోధ పడుతుంది.

కోమా వచ్చినప్పుడు కొందరికి అవ లక్షణాలన్నీ ఒక పార్శ్వంలోనే గోచరిస్తాయి. కళ్ళు ఒక వైపుకు పోతాయి. ఒకవైపు కంటి పాప చిన్నదిగా ఉంటుంది. నోరూ, మొహమూ కూడా ఒక పార్శ్వానికి వంకర పోతాయి. ఒక పార్శ్వంలో కాలూ, చెయ్యీ శక్తిహీనంగా ఎటు పడేస్తే అటు పడేలా ఉంటాయి. రెండో వైపు కాలూ, చెయ్యీ బిగుసుకు పోయి ఉన్నాయి. ఇది పక్షవాతానికి సంబంధించినది. మెదడులో రక్తస్రావం కావడం, ఒక రక్తనాళంలో రక్తం గడ్డ కట్టుకు పోవడం, దుర్మాంసమో గడ్డో ప్రారంభం కావడం, తలకు గాయాలు తగలడం వగైరా కారణాల వల్ల ఇలాంటి స్థితి సంభవిస్తుంది.

మధుమూర్తికి స్పృహ తప్పిపోయిందే కానీ, ఇతర అసాధారణ లక్షణాలేవీ లేవు. కాళ్ళూ చేతులూ యథాప్రకారంగానే ఉన్నాయి. ముఖమూ మామూలుగానే ఉన్నాయి. కంటి పాపలు రెండూ సమానంగానే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితి అనేక రకాల జబ్బుల్లో సంప్రాప్తిస్తుంది. మధుమేహం లోనూ, మూత్రపిండాల వ్యాధి (యూరీమియా) లోనూ, లివరు జబ్బుల (కొలీమియా) లోనూ, మెదడు—పై పొరలనూ ఆవహించే విడాహ వ్యాధుల (మెనింజైటిస్), ఎన్‌కెఫలైటిస్ లోనూ, మెదడు మలేరియా (సెరిబ్రల్ మలేరియా) లోనూ, వడదెబ్బ (సన్ స్ట్రోక్) లోనూ, హిస్టీరియా లోనూ ఇలాంటి కోమా రావచ్చు. ఇలాగ కోమాకు కారణాలు ఇంకా ఎన్నో ఉన్నాయి. వ్యాధి చరిత్రను బట్టీ, వయసును బట్టీ, లక్షణాలను బట్టీ, ప్రత్యేక పరీక్షల ఫలితాలను బట్టీ డాక్టర్లు వ్యాధి నిర్ణయం చేస్తారు.

మధుమేహం కల మధుమూర్తి, మధుసూదన్, మాధవి ల కోమా కథ కమామీషూ తెలుసుకోవాలి. భయపడటానికి కాదు, జాగ్రత్త పడటానికి! మధుమేహంలో కోమా రెండు రకాలుగా రావచ్చు. ఆహార నియమాలు పాటించక అజ్ఞానం వల్లనో, అశ్రద్ధ వల్లనో చికిత్స చేయించుకోకుండా ఉన్న రోగులలో వ్యాధి స్థితి తీవ్రంగా ఉన్నప్పుడు రక్తంలో చక్కెర చాలా ఎక్కువైనందువల్ల ఒక రకం కోమా వస్తుంది. దీనిని 'హైపర్ గ్లైసీమిక్ కోమా' అంటారు. ఇలాంటి వ్యక్తి శ్వాసలో ఒక విధమైన (ఎసిటోన్) వాసన వస్తుంది. మూత్రం మామూలుగా పట్టటం సాధ్య పడదు కాబట్టి రబ్బరు గొట్టం (కెథిటర్)తో తీసి పరీక్షిస్తే చక్కెర ఎక్కువగా ఉంటుంది. రక్తంలో కూడా చక్కెర పరిమాణం అధికంగా ఉంటుంది. దీనికి వైద్యులు ఇన్సులిన్ ఇస్తారు. మనిషి వెను వెంటనే కోలుకుంటాడు.

రెండో రకం కోమా రక్తంలో చక్కెర చాలా తక్కువైనందు వల్ల వస్తుంది. మధుమేహం రోగి ఉపవాసాలూ, ఆహార నియమాలూ పాటిస్తూ, మితి మీరిన మోతాదులో ఇన్సులిన్ తీసుకున్నట్లయితే రక్తంలో చక్కెర తగ్గిపోయి వైకల్యం వచ్చేస్తుంది. చెమటలు పోస్తాయి. నాడి మందగిస్తుంది. స్పృహ ఉండదు. ఇలాంటి స్థితిలో డాక్టర్లు గ్లూకోజ్ రక్తం లోకి ఎక్కించి ప్రాణ దానం చేస్తారు.

మధుమేహం కల వ్యక్తి తన శరీరాన్ని ఈ తులాభారంలో జాగ్రత్తగా సరి దక్కించుకోవాలి. ఆత్మ రక్షణకు ఈ కనీస వైద్య విజ్ఞాన పరిజ్ఞానం ఎంతైనా అవసరం. *

---

వడివడిగా వచ్చి ఇంట్లో దూరాను.

తలుపు చప్పుడయితే మా ఆవిడ బయటికి వచ్చింది.

"అయ్యయ్యో ... ఏమిటండీ అలా తడిసిపోయారు" అంటూ పైగా—"అదేమిటి, అలా ఉన్నారు?" అంది ఎలా ఉన్నానో ... నేను ...

ఎలా ఉన్నాడో కనుక్కోవడానికి ముఖం చాలు. ఆ పడిపోయిన పావురం కూడా తా నెలా ఉన్నదీ కళ్ళతోనే చెప్పలేక చెప్పింది.

టవలు అందిస్తూ అంది మా ఆవిడ. "చెప్పరేమి టండీ ... ఎక్కడికి వెళ్ళారు ఈ వడగళ్ళ వానలో ...?"

అప్పటికే నేను రొప్పుతున్నట్లు తెలిసి వచ్చింది నాకు. ముఖం, తల తుడుచుకుంటూ "బాడ్ లక్" అన్నాను.

ఆ తర్వాత మా ఆవిడ అడక్కముందే ఖాలో నేనే గొణుక్కుంటున్న మాటలు ఎలా బయటికి వచ్చాయో నాకే తెలీదు.

"చ్, పావురాయి మాంసం తిని విన్నాళ్ళయిందో!"

అంతసేపూ ఓపిక పడుతూ కాచుకున్న ఆకాశం ఓ మెరుపు చూపు విసిరింది.

ఆ కుక్క భయంతో పెద్దగా మొరగటం వినిపించింది.

నా కళ్ళే గాదు — ఆ ఉరుముకి చెవులు కూడా మూసుకోక తప్పలేదు నాకు. *

నమోన్నమే...

చిత్రం— ఎస్. లక్ష్మీపతి (టి. నగర్)

